క్లుప్తంగా

గొల్లపల్లిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



కనకాయలంకలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ తల్లి వరలక్ష్మిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కవురు

యలమంచిలి: ఇటీవల కాకినాడలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకుని స్వగ్రామం కనకాయలంక వచ్చిన వైఎస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాస్‌ను సోమవారం ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ పరామర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్‌కు కిడ్నీ దానం చేసిన ఆయన తల్లి వరలక్ష్మిని శాలువాతో సన్మానించారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, పలువురు సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

ఫిష్ ఆంధ్రా ఔట్‌లెట్ ప్రారంభం



కేపీ పాలెం నార్త్‌లో ఫిష్ ఆంధ్రా ఔట్‌లెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రసాదరాజు

నరసాపురం రూరల్: ఆక్వా ఉత్పత్తుల వినియోగం పెంపునకు ఫిష్ ఆంధ్రా ఔట్‌లెట్లు దోహదపడతాయని చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ పంచాయతీ తూర్పుతాళ్లు సెంటర్ వద్ద ఫిష్ ఆంధ్రా ఔట్‌లెట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఫిష్ ఆంధ్రా ఔట్‌లెట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. అందరికీ తెలిసేలా విస్తత ప్రచారం చేయాలని నిర్వాహకురాలు మల్లిపూడి దుర్గాభవానికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎఫ్‌డీవోలు సీహెచ్ రాంబాబు, కె.వినాయక పాల్గొన్నారు.

బెజవాడ దుర్గమ్మకు పట్టు వస్త్రాల సమర్పణ



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మేకా శేషుబాబు, గాదిరాజు వెంకట సుబ్బరాజు కుటుంబ సభ్యులు

పాలకొల్లు అర్బన్: శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు దంపతులు, గాదిరాజు వెంకట సుబ్బరాజు దంపతులు సోమవారం పట్టు వస్త్రాలు సమర్పించినట్టు వారు తెలిపారు. బెజవాడ కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం తమకు లభించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారు.

సమాచార హక్కు సంఘం కార్యదర్శిగా దుర్గారావు

పాలకొల్లు అర్బన్: జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పాలకొల్లు మండలం గోరింటాడ గ్రామానికి చెందిన దేనబోయిన దుర్గారావు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బీహెచ్ సుమిత్రానందన్ సోమవారం తనకు ఉత్తర్వులు పంపినట్లు ఆయన తెలిపారు. త్వరలో పాలకొల్లులో సమావేశం ఏర్పాటు చేసి సమాచార హక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. దుర్గారావును సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి.ఏస్తేరురాణి తదితరులు అభినందించారు.

కాపు వనిత క్లబ్ ఆర్థిక సాయం

పాలకొల్లు సెంట్రల్: ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించడంలో కాపు వనిత క్లబ్ తన వంతు కృషి చేస్తోందని క్లబ్ అధ్యక్షురాలు మంగిన అరుణ తెలిపారు. ఇటీవల భవనం పైనుంచి కిందపడి తీవ్ర గాయాలతో మంచానికే పరిమితమైన జనపరెడ్డి లక్ష్మణరావుకు సోమవారం క్లబ్ సభ్యులు రూ. 8 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ యామన విజయలక్ష్మి, శిద్ధిరెడ్డి శైలజ, గణేష్ల రాధ, మండెల లక్ష్మీభార్గవి, కర్రే రేవతి, రావి సృజన, డాక్టర్ కావలి మౌని తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

పోడూరు: క్రీస్తు బోధించిన ప్రేమ, దయ, కరుణ గుణాలను ప్రతి వ్యక్తి కలిగి ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని వైఎస్ఆర్ సోదరి, ప్రముఖ క్రైస్తవ ప్రసంగీకురాలు వైఎస్ విమలారెడ్డి అన్నారు. కవిటంలోని ఫిలదెల్ఫియా బైబిల్ ఇనిస్టిట్యూట్‌లో సోమవారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై 'ప్రభు సన్నిధికి మార్గం' గ్రంథాన్ని ఆవిష్కరించారు. అలాగే సండే స్కూల్ టీచర్స్ ట్రైనింగ్‌ను ప్రారంభించారు. కన్వీనర్ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యం కోసమే ఆరోగ్య సురక్ష

ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు



నరసాపురం: పట్టణంలో జరిగిన వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ప్రసాదరాజు



పోడూరు: మట్టపర్రులో రోగులకు మందులు అందజేస్తున్న గుడాల గోపి



పెనుగొండ: పెనుగొండలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలు



మొగల్తూరు: పేరుపాలెం సౌత్‌లో వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న ముదునూరి



యలమంచిలి: కాంభొట్లపాలెంలో రోగులకు అందుతున్న సేవలను పరిశీలిస్తున్న గుడాల గోపి

నరసాపురం: పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడకూడదన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. సోమవారం పట్టణంలోని వలవలవారి వీధి 7వ సచివాలయం వద్ద 9,13,14,15 వార్డులకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన ప్రసాదరాజు మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలు కాకూడదనే మహత్తర లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని తీసుకొచ్చారని వివరించారు. ఈ కార్యక్రమం దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఆరోగ్యశ్రీ పథకాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మరింత బలోపేతం చేశారన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీలో 3,200 రకాల జబ్బులకు వైద్యం చేసేలా పథకాన్ని పటిష్టం చేశారన్నారు. శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ,, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు వైకేఎస్, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బులి మస్తాన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా

పెనుగొండ: రాష్ట్రంలో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా కల్పిస్తున్నారని రుడా చైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి అన్నారు. సోమవారం పెనుగొండ సచివాలయం-2 పరిధిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్, ఈసీజీ, వైద్య పరీక్షలను పరిశీలించారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాన్ని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రశంసిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకట రమణ(మిస్సీ), ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జెడ్పీటీసీ పోడూరి గోవర్ధన, సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లిమిల్లి వేణు ప్రతాపరెడ్డి(బాబిరెడ్డి), రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, దేవస్థానం చైర్మన్ కోళ్ల అప్పారావు, ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, పోడూరి రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకర నాగబాబు, సచివాలయ కన్వీనరు వి.నరేంద్ర, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్ కుమార్, చిన్నం రామిరెడ్డి, పంచాయతీ సభ్యులు కాకి ప్రభాకర్, చిట్నీడి రాము, శ్రీదేవి పాల్గొన్నారు.

రుస్తుంబాదలో..

నరసాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామ సచివాలయం వద్ద సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆయన వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన న్యూట్రీషన్ స్టాల్స్‌ను పరిశీలించి రాగిజావ తాగారు. తొలుత రూ.7లక్షల జెడ్పీ (జీఎఫ్) నిధులతో అభివృద్ధి చేసిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రసాదరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొగల్తూరు మండలంలో..

మండలంలోని పేరుపాలెం సౌత్-1 గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రసాదరాజు సందర్శించారు. వైద్య సిబ్బంది, వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఆరోగ్యశ్రీ వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీలు కైల సుబ్బారావు, కవురు మహాలక్ష్మి, సర్పంచ్ తిరుమాని విజయలక్ష్మి, ఎంపీటీసీ అంద్రాజు సరాబందురాజు, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

పోడూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి పిలుపునిచ్చారు. మట్టపర్రు గ్రామంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని పేద కుటుంబాల్లో వెలుగులు నింపి ఉజ్వల భవిష్యత్తును అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. శిబిరాల్లో పేదలకు అవసరమైన ఆరోగ్య సేవలను పూర్తిస్థాయిలో అందించాలని వైద్యారోగ్య సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఇన్‌చార్జి గుడాల గోపి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ చేతుల మీదుగా రోగులకు మందుల కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆదిశేషు, సర్పంచ్ దొమ్మేటి శ్రీనివాస్, ఇన్‌చార్జి డీఎల్‌పీఓ ఎం.బలరామరాజు, ఎంపీడీఓ డి.సుహాసిని, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, మండల ఇన్‌చార్జి కలిదిండి గణపతిరాజు, జిల్లా కార్యదర్శి కొండేటి రవి, గ్రామ అధ్యక్షుడు కొల్లాబత్తుల రవికుమార్ ల్గొన్నారు.

కార్పొరేట్ వైద్య సేవలు

పెనుమంట్ర: పేదలందరికీ కార్పొరేట్ వైద్యం గ్రామ స్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు జగనన్న ప్రభుత్వం కృషి చేస్తోందని రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. సోమవారం కొయ్యేటిపాడు గ్రామంలో సర్పంచ్ తమనంపూడి మునిరామకృష్ణారెడ్డి ఆధ్వర్యాన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్ పర్సన్ వెలగల వెంకటరమణ, జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి, ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, ఎంపీటీసీ గుత్తుల ఈశ్వరుడు, సొసైటీ అధ్యక్షుడు టి.కోదండరమాణా రెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు మేడపాటి సత్యనారాయణరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దొంగా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే జగనన్న లక్ష్యం

యలమంచిలి: రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనేదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. కాంభొట్లపాలెంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సభలో గోపి మాట్లాడుతూ పేదలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం ఉచితంగా అందజేయడమే ధ్యేయంగా గ్రామాల్లో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శిబిరంలో డాక్టర్ జాన్‌లియో, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ జ్యోతి 1,026 మందిని పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్, వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, సర్పంచ్ అనిశెట్టి మల్లిక నవీన్, ఉప సర్పంచ్ పంపన శ్రీనివాస్, ఎంపీటీసీ కంబాల సత్యశ్రీ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శీలం వీరబాబు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ బొంతు వెంకట కర్ణారెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కలసికట్టుగా నిర్ణయాలు



మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ

- ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు
- నరసాపురంలో కౌన్సిల్ సాధారణ సమావేశం

నరసాపురం: పట్టణాభివృద్ధికి సభ్యులంతా కలసికట్టుగా నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు సూచించారు. నరసాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాదరాజు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశాలు సమగ్ర ప్రణాళికల తయారీకి వేదికలుగా మారాలన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా, మున్సిపాలిటీ ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి కూడా అవసరమైన నిధులు తీసుకొస్తామని చెప్పారు. పారిశుధ్యం, వీధిలైట్లు, తాగునీటి సరఫరాలో మెరుగైన చర్యలు చేపట్టాలన్నారు.

వాటర్ వర్క్స్ పనితీరుపై అభ్యంతరం

వాటర్ వర్క్స్ పనితీరు సవ్యంగా లేదని కౌన్సిలర్లు వన్నెంరెడ్డి శ్రీనివాస్, కోటిపల్లి సురేష్, పతివాడ పద్మ అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్‌లో పనిచేసే రెగ్యులర్ ఉద్యోగులను వేరే విధుల్లో నియమించడం దారుణమన్నారు. ఈ సమస్యను సరిదిద్దుతామని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. రోడ్డు మరమ్మతుల కోసం కేటాయించిన నిధులు వేరే పనులకు ఉపయోగించడం తగదని వైకేఎస్ ఆరోపించారు. అజెండా రూపకల్పనలో కూడా అనుమానాలకు తావిచ్చేలా నిర్ణయాలు ఉంటున్నాయని అన్నారు. పాలన వ్యవహారాలు స్పష్టంగా సాగాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమస్యపై వైఎస్సార్ సీపీ సభ్యుడు కేసరి గంగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వార్డులో అనేక బోట్ల రోడ్ల మరమ్మతు పనులు పెండింగ్‌లో ఉండగా అవి చేయకుండా, చైర్‌పర్సన్ ప్రత్యేక అనుమతితో వేరే బోట్ల రోడ్లు వేయడం, అదీ కనీసం కౌన్సిలర్లకు తెలియకుండా చేయడం పద్ధతి కాదని ప్రశ్నించి, సమావేశం నుంచి వెళ్లిపోయారు. పలు సమస్యలపై వైస్ చైర్మన్‌లు కామన నాగిని, కొత్తపల్లి నాని, కౌన్సిలర్లు యర్రా ఉమ, సఖినేటిపల్లి సురేష్, బర్రి జయరాజు, షేక్ యాకూబీబీ, మల్లాడి శేషవేణి, కావలి రామసీత, అడిదల శ్యామల, వంగా శ్రీకాంత్ కన్నా ప్రశ్నించారు. దీంతో సమావేశం వాడీవేడిగా సాగింది. సభ్యుల ప్రశ్నలకు చైర్‌పర్సన్ శ్రీవెంకటరమణ సమాధానాలు ఇచ్చారు.

సంక్షేమం, పారదర్శక పాలనను వివరించాలి



మాట్లాడుతున్న రుడా చైర్‌పర్సన్ షర్మిలా రెడ్డి

పెనుగొండ: పేదల సంక్షేమం, పారదర్శక పాలన కోసమే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి విజయం సాధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రుడా చైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి అన్నారు. సోమవారం పెనుగొండలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి కుటుంబానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి చేశారని, వారికి చేసిన మంచినే వివరించి విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకట రమణ(మిస్సీ), ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జెడ్పీటీసీ పోడూరి గోవర్ధన, వైస్ చైర్మన్ తానేటి మల్లి, వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కె.రమేష్, మండల కన్వీనర్ నల్లిమిల్లి బాబిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేశవరపు గణపతి, యాంద్ర వెంకటేశ్వర్లు, ములపర్రు సర్పంచ్ రాజేశ్వరి ప్రసాద్, సచివాలయ మండల కన్వీనర్ సాక సుబ్రహ్మణ్యం, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం



కొడమంచిలిలో ప్రతిజ్ఞ చేస్తున్న సచివాలయ సిబ్బంది

పెనుగొండ: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశాయని, వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అన్నారు. సోమవారం కొడమంచిలి పంచాయతీ వద్ద బాల్య వివాహాల నిరోధంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయస్సులో వివాహం చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి గోవర్ధన్, ఎంఎల్‌హెచ్‌పీ రూప, రాశి, ఏఎన్ఎంలు పుష్పరాజ్యం, వెంకట రమణ పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: బాల్య వివాహ రహిత రాష్ట్రాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి కోరారు. సోమవారం మండలంలో గ్రామ సచివాలయాల్లో డ్వాక్రా మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. కాంభొట్లపాలెంలో మహిళలతో ఎంపీడీఓ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిశెట్టి మల్లిక వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మళ్ల సోని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహ్మద్ హసీనా, గంధం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ దేవి నమోస్తుతే..



నరసాపురం: పండ్ల మార్కెట్ వద్ద బ్రహ్మచారిణీ దేవి అలంకరణ



పాలకొల్లు సెంట్రల్: క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు



పెనుగొండ: వాసవి శాంతి థాంలో రాజరాజేశ్వరిగా అమ్మవారు

నరసాపురం: శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పండ్ల మార్కెట్ వద్ద ఉన్న ఆలయంలో అమ్మవారు బ్రహ్మచారిణీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ ద్వారా హేమకుమార్, మాలతీ జయభారతి దంపతులు పూజాధికాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండెల సత్యనారాయణ, గునిశెట్టి సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాయపేట పుంతలో ముసలమ్మ ఆలయం వద్ద, గోల్డ్ మార్కెట్ వద్ద స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యాన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పాత బజార్ వలవలవారి వీధిలో భద్రాద్రి రామసాయి మందిర్‌లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. వలవల సురేష్ దంపతుల పూజల్లో పాల్గొన్నారు.

క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో..

పాలకొల్లు సెంట్రల్: శ్రీదేవీ శరన్నవరాత్రులు సందర్భంగా స్థానిక పంచారామ క్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో రెండో రోజు అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించారు. ఉదయం నుంచి లక్ష్మీపార్వతి అమ్మవార్లకు లక్ష కుంకుమార్చనలు చేశారు. స్థానిక వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమ్మవారిని కాశీ విశాలాక్షీ దేవిగా అలంకరించారు. అలాగే స్థానిక యడ్ల బజారు సెంటర్ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకుని కుంకుమ పూజలు చేశారు.

రాజరాజేశ్వరిగా అమ్మవార్లు

పెనుగొండ: మండలంలోని ఆలయాల్లో అమ్మవార్లు రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. పెనుగొండలో శ్రీ నగరేశ్వర మహిషాసురమర్ధని, వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో మూలవిరాట్ వాసవి మాత, మహిషాసురమర్దని మాతలు రాజరాజేశ్వరి దేవి ఆలంకరణలో దర్శనం ఇచ్చారు. అఖిల భారత శ్రీ వాసవి పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యాన వాసవి శాంతి థాంలోనూ మరకత శిల వాసవి మాత శ్రీ రాజరాజేశ్వరి దేవిగా పూజలు, అభిషేకాలు అందుకున్నారు.

వైభవంగా నవరాత్రుల వేడుకలు

నరసాపురం రూరల్: మండలంలోని పలు ఆలయాల్లో శ్రీ దేవీ నవరాత్రుల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. వేములదీవి వెస్ట్ కాపులకొడప సెంటర్‌లో ఏర్పాటు చేసిన దుర్గమ్మను బాలా త్రిపుర సుందరిగా అలంకరించిన తీరు ఆకట్టుకుంది. పితాని మెరక జాజులమ్మ ఆలయంలో, చిన మైనవానిలంక, తూర్పుతాళ్లు, చిట్టవరం తదితర గ్రామాల్లోని దుర్గమ్మ ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. సారవ గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయ కమిటీల సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలో శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జుత్తిగ గ్రామంలో సత్తెమ్మ ఆలయం వద్ద, నత్తారామేశ్వరం గ్రామంలోని శ్రీ విజయదుర్గాదేవి, పెనుమంట్రలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద భవానీ భక్తులు ఆధ్వర్యాన దేవి ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్లు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

ఉత్సాహంగా దసరా శిక్షణ శిబిరం

నరసాపురం: దసరా సెలవులు పురస్కరించుకుని పట్టణంలోని గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరం ఉత్సాహంగా సాగుతోంది. రెండో రోజు సోమవారం పిల్లలతో పుస్తకాలు చదివించారు. పంచతంత్ర కథలు, తెనాలి రామకృష్ణ కథలు చెప్పించారు. రిటైర్డ్ టీచర్ ఉమాపతిరావు పిల్లలకు సమయపాలన ఆవశ్యకతను వివరించారు. రిటైర్డ్ శాస్త్రవేత్త సైన్స్ సందేహాలను నివృత్తి చేశారు. కొప్పర్తి విజయ్‌కుమార్, సుధీర్‌మోహన్ పుస్తకాలు ఎందుకు చదవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి, జీవన్ కుమార్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

కనకదుర్గమ్మను దర్శించుకున్న గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని యడ్లబజారులో వేంచేసియున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) దర్శించుకున్నారు. పాలక మండలి చైర్మన్ కావలి శ్రీనివాసరావు, ఈవో జి.సతీష్‌కుమార్, ట్రస్టీలు గోపికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ, పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పెదగోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ జోగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు లంకలకోడేరు, భగ్గేశ్వరంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

పాలకొల్లు అర్బన్: మండలంలోని లంకలకోడేరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ఉదయం 9 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే ఉదయం 11 గంటలకు భగ్గేశ్వరం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) వైద్య శిబిరాలను సందర్శిస్తారని తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

పాలకొల్లు సెంట్రల్: పంచారామ క్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామానికి చెందిన ముక్కు విజయ కుమార్, రామతారక దంపతులు రూ.1,00,116లు విరాళంగా అందజేశారు. సోమవారం ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈవో యాళ్ల సూర్యనారాయణకు విరాళం అందజేయగా, దాతను స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి బాండ్‌ను అందజేశారు. శ్రీ దేవి నవరాత్రులు సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు, లక్ష్మీపార్వతి అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రి స్వామివారికి పంచహారతులు ఇచ్చారు.

నేడు తాగునీటి సరఫరా నిలిపివేత

నరసాపురం: పట్టణంలోని మున్సిపల్ హెడ్ వాటర్‌వర్క్స్ కార్యాలయంలో మరమ్మతుల కారణంగా మంగళవారం సాయంత్రం కుళాయిల ద్వారా అందించే తాగునీటి సరఫరాను నిలుపుదల చేస్తున్నట్టు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. బుధవారం ఉదయం నుంచి రెండు పూటలా యథావిధిగా తాగునీటి సరఫరా ఉంటుందని, పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com